# ఆంధ్రాలో సామాజిక -సాంస్కృతిక చైతన్యం

1. అంటరానివారిని దేవాలయాల్లో ప్రవేశం కల్పించాలని కోరుతూ శ్రీనారాయణగురు 'ధర్మపాలన యోగం' అనే సంస్థను ఎప్పుడు స్థాపించారు? **జ: 1903లో**

2. 'గులాంగిరి' గ్రంథ రచయిత?

**జ: జ్యోతి బాపూలే**

3. 'జ్యోతిబాపూలే' సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి బ్రాహ్మణాధిక్యతకు వ్యతిరేకంగా ఎక్కడి నుంచి ఉద్యమించాడు?

**జ: మహారాష్ట్ర**

4. 1921లో మొదటి ఆదిహిందూ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించిన వారు?

**జ: భాగ్యరెడ్డివర్మ**

5. 1943లో ఆంధ్ర సారస్వత పరిషత్తును ఎవరు స్థాపించారు?

**జ: బిరుదు వెంకట శేషయ్య**

6. పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని మహాత్మాగాంధీకి ఏ కాంగ్రెస్ సమావేశంలో అందచేశారు?

**జ: విజయవాడ కాంగ్రెస్ సమావేశంలో**

7. 1922 జనవరి నుంచి 1924 మే వరకు తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లా ల్లోని గిరిజన ప్రాంతాల్లో సాగిన 'రంప పితూర్' ఉద్యమనాయకుడు?

**జ: అల్లూరి సీతారామరాజు**

8. 1922లో మొదటి సారి అల్లూరి సీతా రామ రాజు ఆయుధాల కోసం ఏ పోలీస్ స్టేషన్‌పై దాడిచేశాడు? **జ: చింతపల్లి**

9. అల్లూరి సీతారామరాజు జన్మస్థలం?

**జ: మోగల్లు**

10. 'చౌరీ–చౌరా' ఉద్యమాన్ని గాంధీజీ 1922లో ఎక్కడి నుంచి నడిపాడు?

**జ: ఉత్తరప్రదేశ్**

11. 'అభ్యుదయ రచయితల సంఘం' ఏ సంవత్సరంలో ఏర్పడింది? **జ: 1936లో**

12. బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించిన 'విప్లవ వీరుల' గ్రంథ రచయిత పేరు?

**జ: గద్దె లింగయ్య**

13. 'కొల్లాయిగట్టితేనేమి – మా గాంధీ కోమటై పుట్టితేనేమి' గేయ రచయిత?

**జ: బసవరాజు అప్పారావు**

14. 1926లో ఏర్పడిన 'ఆంధ్ర విశ్వవిద్యా లయం' ప్రథమ వైస్‌ఛాన్స్‌లర్ ?

జ: **కట్టమంచి రామలింగారెడ్డి**

15. 'ఆంధ్ర పితామహుడు' అని ఎవరిని అంటారు?

జ: **మాడపాటి హనుమంతరావు**

16. 1938లో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ 'ఆంధ్ర మహిళా సభను' ఎక్కడ స్థాపించారు?

జ: **మద్రాసులో**

17. 'ఇందిరాసేవాసదనం' అనే అనాథ బాలికల వసతి గృహాన్ని హైదరాబాద్‌లో ఎవరు నిర్వహించారు?

జ: **సంగం లక్ష్మీబాయి**

18. గుంటూరులో 'శారదానికేతనం' అనే సంస్థను ఎవరు స్థాపించారు?

జ: **ఉన్నవ లక్ష్మీబాయమ్మ**

19. నైజాం రాష్ట్రంలో 'కమ్యూనిస్టు పార్టీ' ఏర్పడిన సంవత్సరం? జ: **1939**

20. 'కమ్యూనిస్టు పార్టీ' ఆంధ్ర శాఖ ఎప్పుడు ఏర్పడింది? జ: **1934లో**

21. 'అభ్యుదయ మహిళా సంస్థ' స్థాపకులు?

జ: **మల్లాది సుబ్బమ్మ**

22. 'ఆంధ్ర జాతి పునర్వికాస పితామ హుడు'గా ఎవరిని పేర్కొంటారు?

జ: **కందుకూరి వీరేశలింగం**

23. 'పురోహితుడు లేని వివాహాలను' ఎవరు జరిపించారు? జ: **రామస్వామి నాయకర్**

24. 'చీరాల దగ్గర ఆంధ్రవిద్యాపీఠగోష్ఠి సంఘ స్థాపకులెవరు?

జ: **దుగ్గిరాల గోపాలకృష్ణయ్య**

25. 'విశ్వదాత', 'దేశోద్ధారక' బిరుదులున్న వారు?

జ: **కాశీనాథుని నాగేశ్వరరావు**

26. 'స్వతంత్ర' ఆంధ్రాంగ్ల వార పత్రికలను నెలకొల్పిన వారు?

జ: **ఖాసా సుబ్బారావు**

27. 1908 విజయవాడ కేంద్రంగా 'స్వరాజ్య పత్రిక' ఎవరి ఆధ్వర్యంలో వచ్చింది?

జ: **గాడిచర్ల హరిసర్వోత్తమరావు, బోడి నారాయణరావు**

28. భగత్‌సింగ్, చంద్రశేఖర్ అజాద్‌లతో పనిచేసి, ఆంధ్రాలో జాతీయోద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలుగునేత?

జ: **అన్నాప్రగడ కామేశ్వరరావు**

29. 'నా జీవితయాత్ర' రచించిన వారు?

జ: **ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం**

30. 1942 క్విట్‌ఇండియా ఉద్యమ తీర్మానాన్ని ఏ కాంగ్రెస్ మహాసభలో ఆమోదించారు?

**జ: బొంబాయి కాంగ్రెస్ మహాసభలో**

31. ''ఏబది సంవత్సరముల హైదరాబాద్'' గ్రంథ రచయిత?

**జ: మందుముల నరసింగరావు**

32. హైదరాబాద్‌లో 'ఆర్యసమాజం' ఎప్పుడు ఏర్పడింది? **జ: 1892లో**

33. 'ఆంధ్రా ఇన్సూరేషన్ కంపెనీ, భాగ్యలక్ష్మీ, ఆంధ్రాబ్యాంకులను స్థాపించినవారు?

**జ: భోగరాజు పట్టాభి సీతారామయ్య**

34. 1919లో జన్మభూమి అనే ఆంగ్లవార పత్రికను స్థాపించారు?

**జ: భోగరాజు పట్టాభి సీతారామయ్య**

35. 'ఫెదర్స్ అండ్ స్టోన్స్' (Feathers and Stones) రాసిన వారు?

**జ: భోగరాజు పట్టాభి సీతారామయ్య**

36. 'ఆంధ్ర మహిళ' అనే తెలుగు మాస పత్రిక ఎవరు స్థాపించారు?

**జ: దుర్గాబాయ్ దేశ్‌ముఖ్**

37. 'ముసలమ్మ మరణం' అనే పద్యగ్రంథాన్ని తెలుగులో ఎవరు రచించారు?

**జ: కట్టమంచి రామలింగారెడ్డి**

38. మదనపల్లి దగ్గర రిషీ వ్యాలీ స్కూల్‌ని ఎవరు స్థాపించారు? **జ: జిడ్డు కృష్ణమూర్తి**

39. 1891లో జరిగిన నాగపూర్ అఖిల భారత కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించిన వారు?

**జ: పనపాకం ఆనందాచార్యులు**

40. చీరాల-పేరాల ఉద్యమ కాలంలో మద్రాసు శాసనసభ ముఖ్యమంత్రిగా పని చేసిన వారు?

**జ: రాజారామరాయణింగార్**

41. చీరాల-పేరాల రెండు గ్రామాలను వేరు చేసి మున్సిపాలిటీగా ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

**జ: 1919లో**

42. నీతిచంద్రిక అనే గ్రంథాన్ని గద్యంలో ఎవరు రచించారు?

**జ: పరవస్తు చిన్నయసూరి**

43. మాక్సిమ్ గోర్కీ రచించిన మదర్ నవలను తెలుగులో అనువదించిన వారు?

**జ: క్రొవ్విడి లింగరాజు**

44. కందుకూరి వీరేశలింగం సంఘ సంస్కర ణోద్యమానికి వ్యతిరేకంగా 'హిందూ సమాజ్' అనే సంస్థను ఎవరు ప్రారంభిం చారు?

**జ: న్యాపతి సుబ్బారావు పంతులు**

45. 'విగ్రహారాధనను' తిరస్కరించి, ఏకేశ్వరో పాసనం సిద్ధాంతాన్ని ప్రచారం చేసింది?

**జ: బ్రహ్మసమాజం**

46. 1932లో అఖిల భారత హరిజన

సంఘాన్ని స్థాపించిన వారు? **జ: గాంధీజీ**

47. ఆంధ్రాలో స్వదేశీ ఉద్యమ కాలంలో గోదావరి స్టోర్సు స్థాపకులు?

**జ: కాశీనాథుని నాగేశ్వరరావు**

48. 'న్యూ ఇండియా', 'కామన్‌వీల్' అనే రెండు పత్రికలను స్థాపించిన వారు?

**జ: అనిబీసెంట్**

49. 1884లో 'దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ'ని ఎ వరు ప్రారంభించారు? **జ: జి.జి.అగార్కర్**

50. కొండావెంకటప్పయ్య, దాసు నారాయణ రావు సంయుక్త సంపాదకులుగా 'కృష్ణా పత్రిక'ను ఏ సంవత్సరంలో ప్రారంభిం చారు? **జ: 1902లో**

51. 1923లో కాకినాడలో జరిగిన అఖిల భారతీయ కాంగ్రెస్-ఖిలాఫత్ వార్షికోత్స వానికి హైదరాబాద్ నుంచి హాజరైన నాయకుడు?

**జ: మాడపాటి హనుమంతరావు**

52. 'పలికేరాళ్లు' రెండు సంపుటాలు తెలుగులో రచించిన వారు?

**జ: దుర్గాబాయ్ దేశ్‌ముఖ్**

53. 'జపాన్ చరిత్ర' గ్రంథాన్ని రచించింది?

**జ:ఆదిపూడి సోమనాథరావు**

54. 1885లో 'ఆంధ్రప్రకాశిక' అనే మొదటి తెలుగు రాజకీయ వారపత్రికను స్థాపిం చిన వారు? **జ: పార్థసారధి నాయుడు**

55. ఆంధ్రాలో 'వందేమాతరం' ఉద్యమం ప్రచారం కోసం 'బిపిన్ చంద్రపాల్' వచ్చిన సంవత్సరం? **జ: 1907లో**

56. గరిమెళ్ల సత్యనారాయణ 'మాకొద్దీ తెల్లదొరతనం'గేయాన్ని ఏ ఉద్యమం సందర్భంలో రచించా డు?

**జ: ఆంధ్రసహాయ నిరాకరణోద్యమం**

57. 1916లో మద్రాసులో 'హోం రూల్' ఉద్యమాన్ని స్థాపించిన 'అనిబీసెంట్' ఏ దేశస్థురాలు?**జ: ఐరిష్ వనిత**

58. 'ప్రిన్స్ ఆఫ్ వేల్స్' ఆంధ్రాలో ఎప్పుడు పర్యటించారు? **జ: 1921 నవంబర్‌లో**

59. ఆంధ్రాలో బిపిన్‌చంద్రపాల్ ఉపన్యాసాలు తెలుగులోకి అనువదించిన వారు?

**జ: చిలకమర్తి లక్ష్మీ నరసింహం**

60. 1891లో సాంఘిక శుద్ధి సంఘాన్ని స్థాపించిన వారు?

**జ: రఘుపతి వెంకటరత్నం నాయుడు**

61. ఆంధ్ర బ్రహ్మోపాసన మందిరం ఎక్కడుది? **జ: కాకినాడలో**

62. క్రీ.శ. 1800లో రాయలసీమ జిల్లాలైన అనంతపురం, కడప, కర్నూలు, బళ్లారి,దత్తమండలాలను

బ్రిటిషర్లకు దారాదత్తం చేసిన నిజాం నవాబు?

**జ: నిజాం అలీ ఖాన్**

63. 'ముత్యాల సరాలు', 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ'ల రచయిత?

**జ: గురజాడ అప్పారావు**

64. కొమర్రాజు వెంకట లక్షణరావు హైదరాబాద్‌లో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం గ్రంథాలయాన్ని ఏ సంవత్సరంలో నెలకొల్పారు? **జ: 1901లో**

65. తెలుగులో మొదటి పత్రిక సత్యదూతను ప్రచురించిన వారు?

**జ: బళ్లారి క్రిష్టియన్ అసోసియేషన్**

66. 'సోషలిస్ట్ పార్టీ' ఆంధ్రశాఖ అధ్యక్షుడిగా పని చేసిన వారు?

**జ: ఆచార్య ఎన్.జి. రంగా**

67. 1928లో ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని బెజవాడ నుంచి ఎక్కడకు మార్చారు?

**జ: విశాఖపట్నం**

68. 1934లో భారత సోషలిస్టు పార్టీని జయప్రకాష్ నారాయణ స్థాపించారు. దానికి అనుబంధంగా ఏర్పడిన ఆంధ్ర సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు?

**జ: తెన్నేటి విశ్వనాథం**

69. వ్యవహారిక భాషోద్ధారకుడిగా ఎవరిని పేర్కొంటారు?

**జ: గిడుగు రామమూర్తి పంతులు**

70. గ్రాంథిక భాషాభివృద్ధికి పాటుపడే జర్నల్ 1871లో ఆంధ్రభాషా సంజీవనిని ఎవరు స్థాపించారు?

**జ: కొక్కొండ వెంకటరత్నం**

71. స్త్రీలకోసం ప్రత్యేకంగా కందుకూరి వీరేశలింగం 1883లో ప్రారంభించిన మాసపత్రిక ఏది? **జ: సతీ హిత బోధన**

72. మేడమ్ బ్లావట్‌స్కీ, ఓల్కాట్‌లు దివ్యజ్ఞాన సమాజాన్ని మొదట ఎక్కడ స్థాపించారు?

**జ: అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో**

73. బ్రహ్మవివాహం నాటక రచయిత?

**జ: కందుకూరి వీరేశలింగం**

74. బహుప్రజాదరణ పొందిన 'ఆంధ్రుల చరిత్రం' గ్రంథాన్ని 1910లో ఏ సంస్థ ప్రచురించింది? **జ: విజ్ఞాన చంద్రికా మండలి**

75. 'విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను' ఎవరు స్థాపించారు?

**జ: కొమర్రాజు వేంకటలక్షణరావు**

76. కన్యాశుల్కం నాటక రచయిత?

**జ: గురజాడ అప్పారావు**

77. 'ఆంధ్రచారిత్రక పరిశోధన పితామహుడు?

**జ: కొమర్రాజు వెంకట లక్షణరావు**

78. ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి మొదట నాయకత్వం వహించిన వారు?

**జ:పుచ్చలపల్లి సుందరయ్య**

79. గోదావరి నది ఒడ్డున గౌతమీ ఆశ్రమం సీతానగరంలో ఎవరు స్థాపించారు?

**జ: బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం**

80. గౌతమీ ఆశ్రమం నుంచి వెలువడే 'కాంగ్రెస్ పత్రిక' సంపాదకుడు?

**జ: మద్దూరి అన్నపూర్ణయ్య**

81. ఆంధ్రాలో ఉప్పుసత్యాగ్రహం సమయంలో 'పాడవే రాట్నమా ప్రణవ భారత గీతి' గీత రచయిత?

**జ:బసవరాజు అప్పారావు**

82. విశాఖపట్టణం కాకినాడల పై జపాన్ సైన్యం ఏ సంవత్సరంలో బాంబులు వేసింది?

**జ:1942 ఏప్రిల్ 6న**

84. నవ్యసాహిత్యమాల ఎక్కడి నుంచి ప్రచురితమయ్యింది?

**జ:అనంతపురం**

SAKSHI

SAKSHI